జాతీయ తెలుగు దినపత్రిక
ప్రజాజ్యోతి
ప్రతి అక్షరం ప్రజల కోసం
మహబూబ్‌నగర్
నాగర్ కర్నూల్, వనపర్తి
జోగులాంబ గద్వాల
నారాయణపేట





## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన

# కలెక్టర్ విజయేందిర బోయి

- పోలింగ్ సామాగ్రి పక్కాగా అందజేయాలి
- భద్రతా బందోబస్తుతో సకాలంలో పోలింగ్ కేంద్రాలకు తరలింపు ఆదేశాలు





**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి బ్యూరో )** : మున్సిపల్ ఎన్నికలను సజావుగా, పారదర్శకంగా నిర్వహించేందుకు ఎన్నికల ఏర్పాట్లను జిల్లా ఎన్నికల అధికారి, కలెక్టర్ విజయేందిర బోయి క్షుణ్ణంగా పర్యవేక్షించారు. మంగళవారం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ బాలుర జూనియర్ కళాశాల, భూత్పూర్ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల, దేవరకద్ర వ్యవసాయ మార్కెట్ యార్డులో ఏర్పాటు చేసిన డిస్ట్రిబ్యూషన్ సెంటర్లను కలెక్టర్ సందర్శించి ఏర్పాట్లను

- మిగతా 2లో..

## కృష్ణానది ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని

# పరిశీలించిన కలెక్టర్



**నాగర్ కర్నూలు : ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి** ఏపీ,రాష్ట్రాలను కలుపుతూ నాగర్ కర్నూలు జిల్లా కొల్లాపూర్ నియోజకవర్గంలోని సోమశిల వద్ద కృష్ణానదిపై నిర్మించనున్న ఐకానిక్ కేబుల్ వంతెన నిర్మాణ స్థలాన్ని జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా రెవిన్యూ,అటవీ,మరియు జాతీయ రహదారి శాఖల అధికారులతో కలిసి వంతెన నిర్మాణానికి సంబంధించిన అనుమతులు,భూ సంబంధిత అడ్డంకులు,పరిపాలనా అనుమతుల మంజూరు తదితర అంశాలపై సంబంధిత అధికారులతో ఆరా తీశారు. తెలంగాణ రాష్ట్ర భూభాగం నుండి ఆంధ్రప్రదేశ్ భూ భాగం వరకు నిర్మించునున్న ఈ 1,077 మీటర్ల పొడవైన హైబ్రిడ్ కేబుల్ నిర్మాణం అందుబాటులోకి వస్తే నంద్యాల,తిరుపతి వెళ్లే ప్రయాణికులకు కర్నూలు మీదుగా

## కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తులో

# మున్సిపల్ ఎన్నికలు

- సమస్యాత్మక కేంద్రాలపై ప్రత్యేక నిఘా
- 1163 మంది సిబ్బందితో భారీ భద్రతా ఏర్పాట్లు



**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి బ్యూరో ) :** మహబూబ్ నగర్ జిల్లాలో జరగనున్న మున్సిపల్ ఎన్నికలను ప్రశాంతంగా, పారదర్శకంగా నిర్వహించేందుకు జిల్లా పోలీసు శాఖ పకడ్బందీ భద్రతా ఏర్పాట్లు పూర్తి చేసినట్లు ఎస్పీ డి. జానకి తెలిపారు. సమస్యాత్మక పోలింగ్ కేంద్రాలను స్వయంగా సందర్శించి సిబ్బందికి మార్గనిర్దేశం చేసిన ఆమె, ప్రతి కేంద్రం వద్ద కఠిన నిఘా కొనసాగుతుందని వెల్లడించారు. మహబూబ్ నగర్ కార్పొరేషన్‌తో పాటు భూత్పూర్, దేవరకద్ర మున్ని పాలిటీల

- మిగతా 2లో..

## మున్సిపాలిటీ పోలింగ్‌కు

# కట్టుదిట్టమైన భద్రత

- స్వేచ్ఛ వాతావరణంలో ఓటు వేసేలా భద్రత కల్పించాం
- జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ పాటిల్



# కట్టుదిట్టమైన పోలీసు బందోబస్తులో మున్సిపల్ ఎన్నికలు

పరిధిలో మొత్తం 82 వార్డుల్లో ఎన్నికలు జరగనున్నాయి. ఇందుకు 143 పోలింగ్ లొకేషన్లు, 320 పోలింగ్ బూత్‌లు ఏర్పాటు చేశారు. జిల్లా వ్యాప్తంగా 1163 మంది పోలీసు సిబ్బందితో పాటు ఇతర విభాగాల 210 మంది సిబ్బంది బందోబస్తులో పాల్గొంటున్నారు.

జిల్లాలో 87 క్రిటికల్ పోలింగ్ కేంద్రాలను గుర్తించి అక్కడ స్టాటిక్ ఫోర్స్, స్పెషల్ పార్టీ బలగాలను మోహరించారు. 30 రూట్ మొబైల్స్, 10 స్ట్రైకింగ్ ఫోర్స్, 10 స్పెషల్ స్ట్రైకింగ్ ఫోర్స్‌లను ఏర్పాటు చేసి నిరంతర పర్యవేక్షణ కొనసాగిస్తున్నారు. అదనంగా ఇద్దరు అదనపు ఎస్పీలు, ముగ్గురు డిఎస్పీలు, 22 సీఐలు, 53 ఎస్సైలు సహా సాయుధ దళాలు విధుల్లో ఉంటాయి.

పోలింగ్ కేంద్రాల పరిధిలో బిఎన్‌ఎస్‌ఎస్ సెక్షన్ 163 (144 సెక్షన్) అమల్లో ఉంటుందని, గుమికూడటం, అల్లర్లు సృష్టించడం వంటి చర్యలను కఠినంగా అరికడతామని ఎస్పీ హెచ్చరించారు. ఇప్పటివరకు సమస్యాత్మక వ్యక్తులపై చర్యలు తీసుకుంటూ 99 మందిని బైండోవర్ చేయగా, 27 ఆయుధాలను సేఫ్ డిపాజిట్‌లో ఉంచారు. అక్రమ మద్యం తరలింపుపై ప్రత్యేక నిఘా పెట్టి 18 కేసుల్లో 126.93 లీటర్ల మద్యం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు.

పోలింగ్ కేంద్రాలకు సెల్‌ఫోన్లు, ఆయుధాలు, అనుమతిలేని వస్తువులు తీసుకురావద్దని, క్యూ లైన్ పద్ధతి పాటించాలని సూచించారు. ఉదయం 7 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఓటింగ్ జరుగుతుందని, ఓటర్లు తప్పనిసరిగా గుర్తింపు కార్డులు వెంట తీసుకురావాలని సూచించారు. సోషల్ మీడియాలో రెచ్చగొట్టే పోస్టులపై నిఘా ఉంచినట్లు తెలిపారు.

సున్నిత ప్రాంతాల్లో ఫ్లాగ్ మార్చ్‌లు నిర్వహిస్తూ ప్రజల్లో ధైర్యం, విశ్వాసం పెంపొందిస్తున్నామని, ఎలాంటి సమాచారం ఉన్నా డయల్ 100కు తెలియజేయాలని ఎస్పీ విజ్ఞప్తి చేశారు. డబ్బు, మద్యం, బహుమతుల ప్రలోభాలకు గురి కాకుండా ప్రజలు స్వేచ్ఛగా ఓటు హక్కును వినియోగించుకోవాలని కోరారు.

సంక్షిప్త గణాంకాలు:
- 143 పోలింగ్ లొకేషన్లు (87 క్రిటికల్, 56 సాధారణ)
- 1163 మంది పోలీసు సిబ్బంది
- 30 రూట్లు
- 99 మంది బైండోవర్
- 27 ఆయుధాల డిపాజిట్
- 4 ఫ్లయింగ్ స్క్వాడ్‌లు, 4 చెక్‌పోస్టులు
- 200 మంది సాయుధ సిబ్బంది
- 100 స్పెషల్ పార్టీ బలగాలు

మొత్తంగా ప్రశాంత వాతావరణంలో ఎన్నికలు నిర్వహించేందుకు జిల్లా పోలీస్ యంత్రాంగం అన్ని విధాలా సిద్ధంగా ఉందని అధికారులు స్పష్టం చేశారు.

## మున్సిపాలిటీ పోలింగ్‌కు కట్టుదిట్టమైన భద్రత





**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి**

నాగర్ కర్నూల్ జిల్లాలో ఉన్న ఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూషన్ సెంటర్ ను మంగళవారం జిల్లాఎస్పీ సంగ్రామ్ సింగ్ సందర్శించారు.మునిసిపల్ ఎన్నికలలో భాగంగా నాగర్ కర్నూల్,కొల్లాపూర్,
కల్వకుర్తిలో మొత్తం 65 వార్డులకు 131 పోలింగ్ స్టేషన్లకు గాను 62 సమస్యాత్మక పోలింగ్ స్టేషన్లు ఉన్నాయని నేడు మున్సిపల్ ఎలక్షన్ ఉన్నందున జిల్లాలో 828 మంది పోలీస్ సిబ్బందితో భారీ భద్రత ఏర్పాటు చేయడం జరిగింది,03 ఖీూ టీమ్స్ ,03 ూూ టీమ్స్ పని చేస్తున్నాయని ఎవరికి ఎలాంటి ఇబ్బందులు లేకుండా స్వేచ్ఛ వాతావరణంలో ఓటును వినియోగించే విధంగా భారీ కట్టుదిట్టమైన భద్రత ఏర్పాటు చేశామని
ఈ ఎలక్షన్లో డ్యూటీలు నిర్వహిస్తున్న పోలీస్ సిబ్బంది అందరికీ బ్రీఫింగ్ తో పాటు జిల్లాలో ఉన్న వివిధ పోలింగ్ స్టేషన్లను సందర్శించి తగిన సూచనలు సలహాలు ఇవ్వడం జరిగిందని,అలాగేఎన్నికల సామాగ్రి డిస్ట్రిబ్యూటర్ సెంటర్,కౌంటింగ్ హాలును సందర్శించి అక్కడ ఉన్న అధికారులకు పలు సూచనలు మరియు సలహాలు చేయడం జరిగింది.

**సరిహద్దు చెక్ పోస్టును తనఖీ చేసిన ఎస్పీ సంగ్రామ్ సింగ్**

మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో నాగర్‌కర్నూల్ ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్ మంగళవారం వెల్దండ మండలం కొట్ర గేట్ సరిహద్దు చెక్ పోస్టును ఆకస్మికంగాతనఖీ చేశారు.డబ్బు,మద్యం నిషేధిత వస్తువుల అక్రమ రవాణా పై గట్టి నిఘా ఉంచాలని,ఎన్నికలు ముగిసేంతవరకువిధుల్లో ఉన్న అధికారులు,పోలీసులు నిరంతరం అప్రమత్తంగా ఉండాలని ఎస్పీఆదేశించారు.

## ఈదమ్మ దేవత షిడెను దర్శనం చేసుకున్న మంత్రి జూపల్లి కృష్ణారావు

**కొల్లాపూర్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి**

రాయలసీమ ఉమ్మడి జిల్లాలోని వివిధ ప్రాంతాల నుంచి భక్తులు ప్రత్యేక వాహనాలలో ట్రాక్టర్లతో చుట్టుముట్టు ప్రాంతాల ప్రజలు బైకులపై ఈదమ్మ తల్లి దేవతను దర్శనం చేసుకోవటానికి వస్తారు దూరవార ప్రాంతాల నుంచి వచ్చిన భక్తులకు ఆలయం గుడి దగ్గర నీళ్ల వసతులు కల్పించడం. అనంతరం సాయంకాలం తర్వాత రాష్ట్ర మంత్రి జూపల్లి కృష్ణారావు, మాజీ ఎమ్మెల్యే బీరం హర్షవర్ధన్ రెడ్డి విడివిడిగా వచ్చి అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. షిరిడే తిరుగుతున్న సందర్భంలో ఎలాంటి ఇబ్బందులు భక్తులకు కలగకుండా స్థానిక పోలీస్ శాఖ సిఐ మహేష్ ఆధ్వర్యంలో ఎస్సై బండారి సురేష్ పోలీస్ శాఖ సిబ్బందితో బందోబస్తు నిర్వహించి ప్రజలకు ఎలాంటి ఆటంకాలు కలుగకుండా భక్తులకు దర్శనం చేసుకోవడానికి బంధవస్తు నిర్వహించారు. వివిధ గ్రామాల నుండి వచ్చిన భక్తులు అమ్మవారికి బోనాల తో దేవతకు నైవేద్యాలు సమర్పించి ముక్కులు తీర్చుకున్నారు. అనంతరం ఈదమ్మ దేవత ఆలయ కమిటీ అధ్యక్షులు బరిగల రాముడు యాదవ్ మేకల రాముడి యాదవ్ కమిటీ బృందం కలిసి షిడను అలంకరించి ప్రత్యేక పూజలు నిర్వహించి షిడెను ప్రారంభించారు అధిక సంఖ్యలో భక్తులు దర్శనం చేసుకున్నారు.



## కృష్ణానది ఐకానిక్ కేబుల్ బ్రిడ్జి నిర్మాణ స్థలాన్ని పరిశీలించిన కలెక్టర్

వెళ్లాల్సిన అవసరం లేకుండా సుమారు 90 కిలోమీటర్ల దూరం తగ్గనుందని దీంతో ఇరు రాష్ట్రాల మధ్యరవాణా సౌకర్యాన్ని మెరుగుపరచడమే కాకుండా పర్యాటకాభివృద్ధికి తోడ్పడుతుందని కల్వకుర్తి నుంచి ప్రారంభమయ్యే 167వ,జాతీయ రహదారి ప్రాజెక్టులో భాగంగా ఈ కేబుల్ బ్రిడ్జి నిర్మాణం జరుగుతోందని ఈ బ్రిడ్జి వల్ల కృష్ణానది పరిసర ప్రాంతాల్లో పర్యాటక అభివృద్ధికి గణనీయమైన ప్రోత్సాహం లభించనుందని కలెక్టర్ తెలిపారు.
జిల్లా కలెక్టర్ వెంట ఆయా శాఖల అధికారులు తదితరులు ఉన్నారు

## డిస్ట్రిబ్యూషన్ కేంద్రాలను తనిఖీ చేసిన కలెక్టర్ విజయేందిర బోయి

పరిశీలించారు. ఈ సందర్భంగా పోలింగ్ సిబ్బందికి అందజేస్తున్న ఎన్నికల సామాగ్రిపై ప్రత్యేక దృష్టి సారించిన కలెక్టర్, చెక్‌లిస్ట్ ఆధారంగా అవసరమైన ప్రతి సామగ్రి పూర్తిగా అందిందా లేదా అన్నది జాగ్రత్తగా ధృవీకరించుకోవాలని సూచించారు. పోలింగ్ బృందాలు సకాలంలో తమ కేంద్రాలకు చేరుకునేలా ముందస్తు ప్రణాళికతో పర్యవేక్షణ చేయాలని అధికారులను ఆదేశించారు.
పోలింగ్ సామాగ్రి, ముఖ్యంగా బ్యాలెట్ పేపర్ల రవాణా సమయంలో తప్పనిసరిగా సాయుధ పోలీస్ బందోబస్తుతో తరలింపులు చేపట్టాలని స్పష్టం చేశారు. ఎలాంటి ఇబ్బందులు తలెత్తినా వెంటనే ఆర్వో, స్పెషల్ ఆఫీసర్‌లకు సమాచారం అందించాలని తెలిపారు.
పోలింగ్ కేంద్రాలలో ఓటర్లకు తగిన సౌకర్యాలు కల్పించి ప్రశాంత వాతావరణంలో పోలింగ్ నిర్వహించేందుకు కృషి చేయాలని, విధుల్లో నిర్లక్ష్యం లేదా తప్పిదాలు చోటుచేసుకుంటే కఠిన చర్యలు తప్పవని హెచ్చరించారు. ప్రతి ఒక్కరు అప్రమత్తతతో, బాధ్యతాయుతంగా ఎన్నికల విధులు నిర్వహించాలని సూచించారు. ఈ కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఆర్‌డీవో నవీన్, మున్సిపల్ కమిషనర్లు తదితరులు పాల్గొన్నారు.

## అత్యాచారం చేసి, హత్య చేసిన నిందితుడిని రిమాండ్ కు తరలింపు

**కల్వకుర్తి, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి) :**

అత్త పై అత్యాచారం చేసి, హత్య చేసిన దారుణ ఘటనలో నిందితుడిని అదుపులోకి తీసుకొని రిమాండ్ కు తరలించిన పోలీసులు. పోలీసు తెలిపిన వివరాల ప్రకారం నాగర్ కర్నూల్ జిల్లా తిమ్మాజీపేట మండలం అమ్మపల్లి గ్రామానికి చెందిన పసుపుల బైరంపల్లి రాఘవులు నాగర్ కర్నూలు జిల్లా కల్వకుర్తి మండలం రఘుపతి పేట గ్రామానికి చెందిన మృతురాలి రెండవ కూతురు ను వివాహం చేసుకున్నాడు. ఒక సంవత్సరం తరువాత తన స్వంత ఊరు అమ్మపల్లి, తిమ్మాజిపేట మండలం నుండి అత్త / మృతురాలి గ్రామం రఘుపతిపేట్ కు వచ్చి తన అత్త/ ఇంటి వద్దనే ఉంటూ స్వంత ఇంటిని నిర్మించుకొని కూలీ పని చేసుకుంటూ జీవనం కొనసాగిస్తూ అక్కడే స్థిరపడ్డాడు. అనంతరం నిందితుడు మద్యం కు అలవాటు పడి రోజు తాగి వచ్చి భార్య పిల్లలను హింసిస్తూ,ఇంట్లో గొడవపడి 7 నెలల క్రితం ఇంటి నుండి బయటికి వెళ్లి పోయాడు. 10 రోజుల క్రితం మరల అత్తగారి ఊరైన రఘుపతి పేటకు వచ్చి భార్యతో రోజు గొడవపడి కొట్టగా ఆమె భయంతో వాళ్ళ అక్క దగ్గరికి వెళ్ళింది. నేరస్తుడు భార్య అక్క ఊరికి వెళ్లి మరల గొడవపడి తన కొడుకుని తీసుకోని రఘుపతిపేట వచ్చాడు. నిందితుడి బార్య రఘుపతిపేట వచ్చి తన కొడుకుని తీసుకొని వెళ్ళేటప్పుడు తన అమ్మ ఇంటివద్ద ఒక్కతే ఉండటం చూసి ఇంటికి వెళ్ళిపొమ్మని చెప్పి ఆమె వెళ్ళింది. అదే రోజు రాత్రి 11:00 గంటల సమయంలో నేరస్తుడు బాగా తాగి వచ్చి తాగిన మైకంలో ఇంటి ముందు నిద్రిస్తున్న అత్త పై అల్లుడు రాఘవులు అత్యాచారానికి యత్నిస్తుండగా భయంతో ఆమె అరువడంతో పిడికిలితో గట్టిగ ఆమె ఛాతి పై గుద్దాడంతో ఆమె భయంతో కేకలు వేయడంతో పక్కన ఇంటి వారు చూసి మందలించగా పారిపోయాడు.తెల్లవారు జామున పక్క ఇంటి వారు చూసే సరికి ఆమె చనిపోయింది. ఈఘటనపై కూతురు ఇచ్చిన ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు నమోదు చేసుకొని 24 గంటలలో దర్యాప్తు చేసి నేరస్థుని పట్టుకొని రీమాండ్ కు తరలించారు. ఈ ఘటనపై దర్యాప్తు చేసిన సి ఐ నాగార్జున, ఎస్సై మాధవ రెడ్డిని,సిబ్బంది లింగం గౌడ్ , శ్రావణ్ లను జిల్లా ఎస్పీ సంగ్రామ్ సింగ్ జీ పాటిల్, డిఎస్పీ వెంకట్ రెడ్డి లు అబినందించారు.

# ఘట్టు మండలంలో"సీప్"కార్యక్రమం పరిశీలన

## గొర్లఖాన్దొడ్డి అంగన్‌వాడీ కేంద్రం 2ను సందర్శించిన ఎంపిడిఓ చెన్నయ్య





**గట్టు ఫిబ్రవరి 10(ప్రజా జ్యోతి):**
గట్టు మండలంలో ఉన్న 37 అంగన్‌వాడీ కేంద్రాల్లో ఎల్ టి ఐ మైండ్‌ట్రీ ఫౌండేషన్ సహకారంతో శిక్షణ ఫౌండేషన్ ఆధ్వర్యంలో అమలవుతున్న 'సీప్' కార్యక్రమం కార్యకలాపాల పరిశీలనలో భాగంగా గట్టు ఎంపిడిఓ చెన్నయ్య గోర్లఖండొడ్డి అంగన్‌వాడీ కేంద్రం--2ను సందర్శించారు. ఈ సందర్భంగా ఈ కార్యక్రమం ద్వారా అమలవుతున్న వివిధ కార్యకలాపాలు,ఫౌండేషన్ అందించిన టి ఎల్ ఎం కిట్లు, ఫ్లాష్ కార్డుల వినియోగం,అంగన్‌వాడీ టీచర్లకు కార్యకలాపాలపై మార్గనిర్దేశం చేయడానికి శిక్షణ ఫౌండేషన్ ద్వారా మెంటర్‌ను నియమించిన విధానం తదితర అంశాలను పరిశీలించారు. అలాగే ఈ కార్యక్రమాల ద్వారా పిల్లల ఈ సి సి ఈ విద్యాభివృద్ధికి కలుగుతున్న ప్రయోజనాలపై శిక్షణ ఫౌండేషన్ సీనియర్ మెంటర్ మరియు అంగన్‌వాడీ టీచర్‌తో ఎంపిడిఓ చెన్నయ్య మాట్లాడి వివరాలు తెలుసుకున్నారు. కార్యక్రమాన్ని సమర్థవంతంగా,విజయవంతంగా అమలు చేస్తున్న శిక్షణ ఫౌండేషన్ మరియు ఎల్ టి ఐ మైండ్‌ట్రీ ఫౌండేషన్‌లను ఆయన అభినందిస్తూ కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో సి డి పి ఓ హేమలత మేడం,గట్టు నీతి ఆయోగ్ కోఆర్డినేటర్ అఫ్జల్,గట్టు మండలంలో శిక్షణ ఫౌండేషన్ కార్యకలాపాలను పర్యవేక్షిస్తున్న సీనియర్ మెంటర్ భాగ్యమాన్,అంగన్‌వాడీ టీచర్ టి. అరుణ మేడమ్‌తో పాటు మెంటర్లు రంగస్వామి,శ్రీశైలం,హనుమంతు,గంగయ్య,ప్రేమ్ రాజు పాల్గొన్నారు.

# మున్సిపల్ ఎన్నికల్లో సైలెన్స్ పీరియడ్ అమలు

**-ఎగ్జిట్ పోల్స్ పై నిషేధం**
**-ఎన్నికల నియమావళి ఉల్లంఘిస్తే కఠిన చర్యలు**
**-జిల్లా ఎన్నికల అధికారి,కలెక్టర్ బాదావత్‌సంతోష్**



**నాగర్ కర్నూల్: ఫిబ్రవరి 10ప్రజా జ్యోతి**
రెండవ సాధారణ మున్సిపల్ ఎన్నికల నేపథ్యంలో ఎన్నికల నియమావళిలో భాగంగా సైలెన్స్ పీరియడ్ అమలులో ఉన్నందున,ఎన్నికలతో ముడిపడిన అంశాలపై ఎవరూ పత్రికా ప్రకటనలు జారీ చేయరాదని,సమావేశాలు నిర్వహించరాదనిజిల్లా కలెక్టర్ అన్నారు. మంగళవారం కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ నుండి ప్రకటన విడుదలచేశారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూఎన్నికల సంఘం అనుమతి పొందిన అధికారులు మాత్రమే ఎన్నికల నిర్వహణకు సంబంధించిన అంశాలపై మాట్లాడేందుకు అనుమతి ఉంటుందని పోలింగ్ ప్రక్రియ పూర్తయ్యే వరకు ఈ ఆంక్షలు కొనసాగుతాయని,ఎగ్జిట్ పోల్స్‌పై కూడా నిషేధం అమలులో ఉన్నందున ఎన్నికల నియమావళిని ఉల్లంఘించిన వారిపై నిబంధనలకనుగుణంగా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు.

# గురుకుల నిర్మాణ పనుల్లో వేగం పెంచాలి






**-వచ్చే విద్యా సంవత్సరం నాటికి పనులు పూర్తి కావాలి**
**-జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్**

**నాగర్ కర్నూల్ : ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి**
యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల పనులను నాణ్యత ప్రమాణాలను పాటిస్తూనేనిర్మాణ పనులను వేగవంతం చేయాలని జిల్లాకలెక్టర్ బాదావత్ సంతోష్ అన్నారు. కొల్లాపూర్‌నియోజక వర్గానికి సంబంధించిన పెంట్లవెల్లిమండలం జటప్రోల్ గ్రామంలో నిర్మాణంలో ఉన్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ పాఠశాలను జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ మంగళవారం ఆకస్మికంగా తనిఖీ చేసి నిర్మాణ పనులు పరిశీలించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల నిర్మాణ పనులు వేగవంతంగా పూర్తి చేయాలని 200 కోట్ల రూపాయల అంచనాతోనిర్మిస్తున్న యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల ద్వారా విద్యార్థులకు అంతర్జాతీయ స్థాయిలో విద్య అందించే లక్ష్యంతో ప్రభుత్వం చర్యలు చేపడుతోందని,వచ్చే విద్యా సంవత్సరం నాటికి నిర్మాణం పూర్తి కావాలన్నారు. గురుకులపాఠశాల నిర్మాణ పనులు అత్యున్నత నాణ్యత ప్రమాణాలతో చేపట్టాలని,పనుల్లో వేగం పెంచేలా సంబంధిత అధికారులు చర్యలు తీసుకోవాలని,25 ఎకరాల ప్రభుత్వస్థలంలో విశాలమైన తరగతి గదులు,పాఠశాల భవనాలు,క్రీడా మైదానాలు ఏర్పాటు చేయనున్నట్లు కలెక్టర్ తెలిపారు. యంగ్ఇండియా ఇంటిగ్రేటెడ్ గురుకుల పాఠశాల ద్వారాకొల్లాపూర్ నియోజకవర్గ పరిధిలోని విద్యార్థులకు నాణ్యమైన విద్య సాంకేతికత,నైపుణ్యాభివృద్ధిశిక్షణ లభిస్తుందన్నారు. నిర్మాణ పనులను వచ్చే విద్యా సంవత్సరం నాటికి అందుబాటులోకితీసుకువచ్చేలా ప్రణాళికాబద్ధంగా చేపట్టాలని, ఎప్పటికప్పుడు పనులను పరిశీలిస్తూ రోజువారీ నివేదికలు అందజేయాలని కలెక్టర్ అధికారులకు సూచించారు. కలెక్టర్ వెంట కొల్లాపూర్ ఆర్డీవో బన్సీలాల్,ఇంజనీరింగ్ అధికారులు,పెంట్లవెల్లి తాహసిల్దార్ ఉన్నారు.

# ఆదిశిలా క్షేత్రాన్ని దర్శించుకున్న జిల్లా వ్యవసాయ శాఖ అధికారి



**మల్దకల్ ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి):**
జోగులాంబ గద్వాల జిల్లా మల్దకల్ మండలం కేంద్రంలోని ఆదిశిలా క్షేత్రంలో వెలిసిన శ్రీ స్వయంభు లక్ష్మీ వెంకటేశ్వర స్వామి దేవాలయంలోజిల్లా వ్యవసాయ శాఖ అధికారి ఎం వీరప్ప దర్శించుకున్నారు. ఆలయం అర్చకులు మధుసూదనాచారి ఆలయంలో అర్చనలు చేయించారు. అనంతరం స్వామివారి తీర్థ ప్రసాదాలు శేషవస్త్రం బహుకరించారు. జిల్లా అధికారి వెంట ఎర్రవల్లి వ్యవసాయ శాఖ అధికారి సురేష్ గౌడ్,పాపన్న తదితరులు ఉన్నారు. జిల్లా కేంద్రంలోని వ్యవసాయ శాఖ కార్యాలయంలో ఈనెల 1వ తేదీన పదవి బాధ్యతలు స్వీకరించారు. మండల కేంద్రంలోని పలు ఫర్టిలైజర్ షాపులను తనిఖీ చేశారు. యూరియా యాప్ సక్రమంగా అమలు జరుగుతుందా లేదా పలు దుకాణాలను తనిఖీలు చేశారు.

# జాదరావుపల్లి గ్రామంలో గ్రామసభ నిర్వహణ

**మద్దూర్ మండల ప్రతినిది ప్రజాజ్యోతి ఫిబ్రవరి10:**
మద్దూర్ మండలంలోని జాదరావుపల్లి గ్రామంలో గ్రామ సర్పంచ్ జి. సాయప్ప అధ్యక్షతన గ్రామసభను నిర్వహించారు. ఈ గ్రామసభలో గ్రామంలోని పలు అభివృద్ధి కార్యక్రమాలపై విస్తృతంగా చర్చించారు. ప్రధానంగా సీసీ రోడ్లు, డ్రైనేజీలు, ఇంకుడు గుంతల నిర్మాణం, పారిశుద్ధ్య నిర్వహణ తదితర అంశాలపై సభలో చర్చ జరిగింది. గ్రామంలో కొంతమంది రోడ్లపైకి నీళ్లు వదలడం వల్ల రోడ్లు పూర్తిగా దెబ్బతిని ప్రజలకు తీవ్ర ఇబ్బందులు కలుగుతున్నాయని సభ్యులు పేర్కొన్నారు. ఈ నేపథ్యంలో ప్రతి ఇంటి వద్ద ఇంకుడు గుంతలు నిర్మించుకోవాలని, ఎవరూ రోడ్లపైకి నీళు వదలకూడదని గ్రామసభలో నిర్ణయించారు. అలాగే రాబోయే కాలంలో ఉపాధి హామీ పనులు ప్రారంభం కానున్న నేపథ్యంలో గ్రామం నుండి ఉపాధి కూలీల సంఖ్యను పెంచాలని, అలాగే పండ్ల తోటల పెంపకాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఏపీవో నాగరాజ్ గ్రామసభ దృష్టికి తీసుకువచ్చారు. ఈ కార్యక్రమంలో వార్డు సభ్యులు, పంచాయతీ కార్యదర్శి, ఆశా కార్యకర్తలు, అంగన్వాడి కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



# రైల్వే హాల్ట్ ఏర్పాటు చేయాలనీ రైల్వే జీఎం కి వినతిపత్రం అందజేసిన ఎమ్మెల్యే విజయుడు

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 10:**
జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం మానవపాడు నూతన రైల్వే హాల్ట్ ఏర్పాటు చేయాలి మానవపాడు మండల కేంద్రం అండర్ రైల్వే బ్రిడ్జి దగ్గర పాత రైల్వే స్టేషన్ కాకుండా కొత్తగా రైల్వే స్టేషన్,రైల్వే హాల్ట్ ఏర్పాటు చేయాలని మంగళవారం రోజున రైల్వే జీఎం రైల్వే స్టేషన్ల చెకింగ్ విషయంలో గద్వాలకు రాగ రైల్వే జీఎం కి అలంపూర్ ఎమ్మెల్యే విజేయుడు మానవపాడు గ్రామ రైతు సంఘం గ్రామ ప్రజలు వినతిపత్రం అందజేశారు.



# కొప్పునూర్ గ్రామంలో ఉచిత కంటి వైద్య శిబిరం

### మిషన్ మధుమేహం కింద డయాబెటిస్ రెటినోపతి పరీక్షలు

**చిన్నంబావి, ఫిబ్రవరి 10 (ప్రజాజ్యోతి):** వనపర్తి జిల్లా వైద్య శాఖ ఆధ్వర్యంలో, "మిషన్ మధుమేహం" కార్యక్రమంలో భాగంగా చిన్నంబావి మండల కేంద్రంలో కొప్పునూర్ గ్రామ పంచాయతీ ప్రాంగణంలో ఉచిత కంటి (దృష్టి) వైద్య శిబిరం నిర్వహించారు. చిన్నంబావి మండల ప్రభుత్వ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో వంద రోజుల మధుమేహ దృష్టి వైద్య శిబిరాల శ్రేణిలో భాగంగా ఈ కార్యక్రమాన్ని చేపట్టారు. ఉమ్మడి మండల ఆరోగ్య కేంద్రం డాక్టర్ వంశీకృష్ణ, డాక్టర్ హేమవర్ధన్ నేతృత్వంలో వైద్య బృందం గ్రామస్తులకు కంటి పరీక్షలు నిర్వహించింది. డయాబెటిస్ కారణంగా కంటి చూపుపై పడే ప్రభావాలపై ప్రజలకు అవగాహన కల్పించారు. గ్రామ సర్పంచ్ వడ్డేమాన్ బిచ్చన్న, ఉప సర్పంచ్ సుదర్శన్ రెడ్డి సహకారంతో ఈ శిబిరాన్ని నిర్వహించారు. వైద్య బృందంలో డాక్టర్లు ఖాదర్, కేశవులు, టీం కోఆర్డినేటర్, హెల్త్ అసిస్టెంట్స్ కొండయ్య, జహంగీర్ పాల్గొన్నారు. షుగర్ వ్యాధిగ్రస్తులు మందులు క్రమం తప్పకుండా తీసుకోకపోతే కంటి చూపు మందగించడం, చూపు కోల్పోవడం వంటి తీవ్రమైన సమస్యలు ఎదురవుతాయని వైద్యులు హెచ్చరించారు. ప్రతి మూడు నెలలకు ఒకసారి ప్రభుత్వ ఆసుపత్రుల్లో కంటి పరీక్షలు చేయించుకోవాలని సూచించారు. ఈ శిబిరంలో మొత్తం 95 మందికి కంటి, షుగర్ పరీక్షలు



నిర్వహించగా, దృష్టిలోపం అధికంగా ఉన్న 26 మందిని వనపర్తి ప్రభుత్వ ఆసుపత్రికి రిఫర్ చేశారు. ఈ కార్యక్రమంలో గ్రామ సెక్రటరీ నాగరాజు, ఏఎన్ఎం జయమ్మ, ఆశా వర్కర్లు రాజేశ్వరి, సీత, యశోద, ఈశ్వరమ్మ, గ్రామ పెద్దలు, మహిళలు, యువత పెద్ద సంఖ్యలో పాల్గొని శిబిరాన్ని విజయవంతం చేశారు.

# వందమంది పోలీసులు చేసే పనిని ఒక్క సీసీ కెమెరా చేస్తుంది

**కొల్లాపూర్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి** మునిసిపాలిటీ పరిధిలో ఉన్న చుక్కాయిపల్లి గ్రామపంచాయతీ పరిధిలో సీసీ కెమెరాలు ప్రారంభించిన నాగర్ కర్నూల్ డి.ఎస్.పి కొల్లాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ మరియు సబ్ ఇన్స్పెక్టర్ పోలీస్ శాఖ వారిచేత సీసీ కెమెరాలను ప్రారంభించారు. గత నెల రోజులుగా గ్రామంలో దొంగతనాలు సైబర్ నేరగాళు ఆడపడుచుల భద్రతకు అంతులేకుండా ఉందని కాలనీలో చలామణి అవుతున్న సైబర్ నేరగాళ్లు కు దొంగలకు ముందు జాగ్రత్తగా కాలనీలో సీసీ కెమెరాలు ఏర్పాటుకు ఆర్థిక సహాయం అందించిన కొల్లాపూర్ మున్సిపాలిటీ మూడో వార్డు కౌన్సిలర్ గా కాంగ్రెస్ పార్టీ బలపరిచిన అభ్యర్థి మాచుపల్లి బాలస్వామి. కాలనీ వాసులు కాలనీలో సమస్యలు ఉన్నాయని తెలియపరచినచో తక్షణమే ఆయన కాలనీలో ఆడపడుచులపై అత్యాచారాలు కాలనీలో సైబర్ నేరగాళ్ల దొంగతనాలు ఎక్కువగా జరుగుతున్నాయని కాలనీ భద్రత కొరకు కాలనీ భద్రత కొరకు తక్షణమే లక్ష రూపాయలు ఆర్థిక సహాయం కింద అందజేశారు, సీసీ కెమెరాలు ఏర్పాటు చేసుకునే విధంగా కాలనీవాసులకు వివరించారు. వాటిని మంగళవారం రోజు మున్సిపల్ ఎన్నికల ఓట్ల సందర్భంగా నాగర్ కర్నూల్ డి.ఎస్.పి స్థానిక సర్కిల్ ఇన్స్పెక్టర్ సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్ శాఖ వారి చేతుల మీదగా సీసీ కెమెరాలు ఓపెనింగ్ చేయించారు. ఇట్టి విషయాన్ని కాలనీ ప్రజలు పదవి లేకపోయినా అభివృద్ధి విషయాన్నీ కాలనీవాసులు గమనిస్తూనే ఉన్నారు. మాచుపల్లి బాలస్వామి





మాట్లాడుతూ. కాలనీలో ప్రజలకు అందుబాటులో ఉండే నాయకుడిని ఎన్నుకోవాలి అప్పుడే ప్రజల సమస్యలపై దృష్టి పెట్టి మీ పరిష్కారానికి మార్గాలు దొరుకుతాయి అలాంటి నాయకున్ని ఎన్నుకుంటారని ప్రజలకు విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో. కొల్లాపూర్ సర్కిల్ ఇన్స్పెక్టర్ , సబ్ ఇన్స్పెక్టర్ ఆఫ్ పోలీస్, స్థానికనాయకులు, కార్యకర్తలు మరియు గ్రామ ప్రజలు తదితరులు ఉన్నారు.

# న్యాయవాదుల రక్షణ చట్టం అమలు చేయాలి

### – చేవెళ్ల ఘటనకు నిరసనగా రెండు రోజులుగా విధులు బహిష్కరించిన మహబూబ్‌నగర్ లాయర్లు
### – తెలంగాణ చౌరస్తాలో ఆందోళన

**మహబూబ్‌నగర్, ఫిబ్రవరి 10 (ప్రజా జ్యోతి బ్యూరో ) :** చేవెళ్ల కోర్టులో న్యాయవాది స్వప్న హత్య ఘటనను తీవ్రంగా ఖండిస్తూ మహబూబ్‌నగర్ జిల్లా న్యాయవాదులు రెండో రోజు కూడా విధులను బహిష్కరించారు. న్యాయవాదుల రక్షణకు ప్రత్యేక చట్టం అమలు చేయాలని డిమాండ్ చేస్తూ కోర్టు ప్రాంగణం నుంచి తెలంగాణ చౌరస్తా వరకు భారీ ర్యాలీ నిర్వహించి నిరసన వ్యక్తం చేశారు. న్యాయవాదులు నినాదాలు చేస్తూ చౌరస్తాకు చేరుకుని పోలీసుల వైఖరిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. పోలీసులు సకాలంలో స్పందించకపోవడం, నిర్లక్ష్యంగా వ్యవహరించడం వల్లే ఒక మహిళా న్యాయవాది ప్రాణాలు కోల్పోయిందని ఆరోపించారు. ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వాలు కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు. న్యాయవాదుల సంఘం ఉపాధ్యక్షుడు వెంకటయ్య మాట్లాడుతూ, న్యాయవాదులు తమ వృత్తి నిర్వహణలో భద్రత లేకుండా పని చేయాల్సి వస్తోందని, దేశవ్యాప్తంగా అమలయ్యేలా ప్రత్యేక రక్షణ చట్టాన్ని వెంటనే తీసుకురావాలని కోరారు. సకాలంలో చర్యలు తీసుకుని ఉంటే స్వప్న ప్రాణాలు నిలిచేవని అన్నారు. సీనియర్, జూనియర్, మహిళా న్యాయవాదులు పెద్ద సంఖ్యలో పాల్గొని "లాయర్లకు భద్రత -- ప్రభుత్వ బాధ్యత", "న్యాయవాదుల రక్షణ చట్టం వెంటనే అమలు చేయాలి" అంటూ నినాదాలు చేశారు. సంఘీభావంగా కోర్టు పనులు నిలిపివేసి నిరసన కొనసాగించారు.

ఈ కార్యక్రమంలో న్యాయవాదుల సంఘం ప్రధాన కార్యదర్శి శ్రీధర్ రావు, సీనియర్ న్యాయవాది ఆనందరావు, చంద్రమౌళి, బార్ అసోసియేషన్ మీడియా సెల్ ఇంచార్జ్ తగిలి కృష్ణ, తదితరులు పాల్గొన్నారు.

న్యాయవాదుల భద్రతకు హామీ ఇచ్చే వరకు ఆందోళనలు కొనసాగిస్తామని వారు స్పష్టం చేశారు.



# రాజ్యాంగ స్ఫూర్తితో కులనిర్మూలన కోసం పోరాడుదాం



**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 10:** రాజ్యాంగ కుల నిర్మాణాల కోసం పోరాటం చేసిన సమరయోధుడు యాక్తాపురం ప్రభాకర్. అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం యాక్తాపురం గ్రామ నివాసి అయిన ప్రభాకర్ వర్ధంతి సభలో కులనిర్మూలన పోరాట సమితి రాష్ట్ర నాయకుడు హిమాద్రి రవికుమార్ పిలుపు. యాక్తాపూర్ ప్రభాకర్ సమాజంలో ఉన్న కులపరమైన అసమానతలకు వ్యతిరేకంగా జీవితమంతా పోరాటం కొనసాగించాడు. ఆయన అన్ని కులాల ఐక్యతకోసం పోరాడాడు. రాజ్యాంగం ఇచ్చిన హక్కులను విద్యార్థులు చదువుకోవడంవల్లనే సాధించుకోగలరని సమాజాన్ని చైతన్య పరిచిన నాయకుడు ప్రభాకరన్న. ప్రభాకరన్న నిజాయితీకి మారుపేరు. ఆయన నిబద్ధత కలిగిన పీడిత ప్రజల పక్షపాతి. విలువలతో కూడిన ఆచరణ ద్వారా వేలాదిమంది ప్రజల అభిమానం చూరగొన్న నాయకుడు. ఆయన నిత్యం మల్లెపూవులాంటి తెల్లని వస్త్రాలు ధరిచి ఆత్మగౌరవ ప్రతీకగా జీవించాడు. అట్టుడుగు వర్గాల ప్రజలకు ఆయన లేని లోటు తీరనిది. ఈ కార్యక్రమంలో కులనిర్మూలనపోరాటసమితి రాష్ట్ర నాయకుడు హిమాద్రి రవికుమార్.
బిఆర్ఎస్ నాయకులు రాగన్న,సుధాకర్ రెడ్డి, ప్రభాకరన్న కుమారుడు అనిల్. తెలంగాణ ఉద్యమకారుడు భీమేశ్వర్ రెడ్డి,తెలంగాణ ఉద్యమ గాయకుడు తిమ్మన్న నాయుడు, లింగరాజు తదితరులు పాల్గొన్నారు.

## వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి

**అలంపూర్ డివిజన్ (ప్రజాజ్యోతి) ఫిబ్రవరి 10:** గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో వ్యక్తి మృతి ఇటిక్యాల ఎస్ఐ కె.రవి కథన మేరకు జోగులాంబ గద్వాల జిల్లా అలంపూర్ నియోజకవర్గం ఎర్రవల్లి మండలం ఎర్రవల్లి గ్రామా నివాసి అయిన ఉప్పరి రామాంజనేయులు (33) సం " 09-2-2026 నాడు రాత్రి సమయంలో అందాజా 10:30 గంటల సమయంలో ఉప్పరి రామాంజనేయులు తోలమడుగు దగ్గర ఎన్ హెచ్ 44 రోడ్డు దాటుతుండగా ఏదో గుర్తుతెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్ర గాయాలు అవ్వడంతో చికిత్స నిమిత్తం కర్నూలు హాస్పిటల్ తరలించగా చికిత్స పొందుతూ 10 వ తేదీన మరణించడం జరిగింది. మృతునికి భార్య ఇద్దరూ కూతుర్లు కలరు మృతుని భార్య గోవిందమ్మ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేయడం జరిగిందని ఇటిక్యాల ఎస్ఐ కె.రవి తెలపడం జరిగింది.

## ఈదమ్మ జాతర అంగరంగ వైభవంగా షిడే ఉత్సవాలు

**కొల్లాపూర్ ఫిబ్రవరి 10 ప్రజా జ్యోతి** పట్టణ కేంద్రం పరిధిలో ఉన్న ఈదమ్మ దేవత ఉత్సవాల భాగంగా మంగళవారం రోజు షిడే కార్యక్రమానికి చుట్టుముట్టు పక్కలో ఉన్న గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో పాల్గొని జాతర ఉత్సవాలను తిలకించారు. ఈదమ్మ తల్లి దేవతకు చుట్టుముట్టు గ్రామాల ప్రజలు అధిక సంఖ్యలో వచ్చి భక్తులు బోనాలతో కల్లు సీసా కోడి తీసుకొని అమ్మవారికి నైవేద్యాలు సమర్పించి భక్తులు మా కోరికలను తీర్చుమని అమ్మవారిని వేడుకున్నారు. అమ్మవారి గుడి చుట్టూ షిడెను ఐదు ప్రదక్షిణాలు చేసి మరల ఎద స్థానంలో షిడే కూర్చుంటుంది. అట్టి సమయంలో భక్తులు అధిక సంఖ్యలో బోనాలతో కళ్ళు సీసాలతో కోడి తో అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహిస్తారు.



